

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
బుధవారం
03 ఏప్రిల్ 2024
పేజీలు : 08



## ఎన్నికలవేళ..



# గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు..

- ఎన్నికల కోడ్ కూసిన.. పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు..
- పుట్టగొడుగుల కిరాణా షాపుల్లో వెలుస్తున్న బెల్ట్ షాపులు..
- ఎక్సైజ్ శాఖ సర్కిల్ పరిధిలో మద్యం
- మత్తులో జోగుతున్న పల్లెలు..





**తుంగతుర్తి ఏప్రిల్ 2 (జనంసాక్షి):** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న తుంగతుర్తి ఎక్సైజ్ శాఖ పరిధిలోని అన్ని మండలాల పరిధిలోని అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతుంది.బెల్ట్ షాపుల దందాను అరికట్టాల్సిన ఎక్సైజ్ పోలీసులు మిగతా 2లో..

## పలు సమస్యలు మంత్రి తుమ్మల దృష్టికి



3లో..

**పోలింగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై అధికారులకు పూర్తి అవగాహన, శిక్షణా కార్యక్రమం**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్**



6లో..

## వడదెబ్బపై అవగాహన కల్పించాలి

అన్ని వైద్యశాలల్లో మందులు వైద్యాధికారులు అందుబాటులో ఉండాలి

వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందాలి

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

6లో..



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

కోదాడ,రూరల్ ఏప్రిల్ 2

వడదెబ్బపై అవగాహన కల్పించాలి

అన్ని వైద్యశాలల్లో మందులు వైద్యాధికారులు అందుబాటులో ఉండాలి

వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందాలి

-జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు





సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జిల్లాలో ఎండ తీవ్రత రోజురోజుకు ఎక్కువగా ఉంటున్నందున వడదెబ్బ తగలకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు వైద్యాధికారులను ఆదేశించారు.మంగళవారం ఆత్మకూర్(ఎస్) పీహెచ్సీని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నందున వచ్చే వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలందాలని అన్నారు.పిహెచ్సీ పరిధిలో గల గ్రామ ప్రజలకు వడదెబ్బ తగలకుండా ముందస్తుగా

విధులను పక్కనపెట్టి ఇసుక, మట్టి మాఫియాతో కలిసి

# విధులుల్లో తప్పతాగిన ఏఎస్సై..



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 02 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో అంతరాష్ట్ర చెకోపోస్టు వద్ద మద్యం, డబ్బు తరలి పోకుండా పహారా కాయాల్సిన ఖాకీలు విధులను పక్కనపెట్టి ఇసుక, మట్టి మాఫియా తో కలిసి ... తప్పతాగిన సంఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగుచూసింది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఆంధ్రా సరిహద్దున వేలేరు వద్ద ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెకోపోస్టులో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై సత్యం రాత్రి సమయంలో అటుగా వచ్చిపోయే గ్రావెల్, మట్టి మాఫియాకు చెందిన కొందరు వ్యక్తులతో కలిసి అక్కడే ఉన్న ఓ బెల్టుషాపులో మద్యం సేవిస్తున్నారు. ఇది గమనించిన కొందరు స్థానికులు వీడియో తీయగా అది చూసిన ఏఎస్సై సెల్ఫోన్ లాక్కునే ప్రయత్నం చేశారు. అప్పటికే కొందరు మీడియా వ్యక్తులు కూడా అక్కడకు మిగతా 3లో..

# ఎన్నికలవేళ..గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు..

వైన్ షాప్‌లు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో కిరాణా షాపుల్లో బెల్ట్ షాపుల మాదిరిగా పుట్టగొడుగుల వేలుస్తున్నాయి. బెల్టుషాప్ యజమానులు తమ జేబులు నింపుకునేందుకు నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపులు తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు సమయం ఎంతైనా మద్యం దొరుకుతుంది. ఎక్సైజ్ సర్కిల్ శాఖ పరిధిలోని ఆరు మండలాల్లోనే అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నట్లు సమాచారం. పగలు రాత్రి తేడా అనేది లేకుండా ఆయా మండల కేంద్రంలోని వైన్ షాప్ ల నుండి ఆటోలలో కొనుగోలు చేసిన మద్యాన్ని అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో గ్రామాల్లోని బెల్ట్ షాపులు ఆదాయం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నాయి. ఇళ్ల మధ్యలోనే ఇట్టి అమ్మకాలు కొనసాగుతున్నాయి. మహిళలు అభ్యంతరాలు వ్యక్తం చేసిన అధికారుల అండదండలతో కొనసాగుతున్నాయి. చాలా గ్రామాల్లో కిరాణా షాపు ముసుగులో ప్రజలకు అవసరమైన నిత్యవసర వస్తువులు అమ్ముతూ మరోపక్క మద్యం సీసాలు అధిక రేట్లకు అమ్ముతూ మందుబాబుల జేబులు గుల్ల చేస్తున్నారు.. ముఖ్యంగా యువత మద్యానికి చెడు అలవాట్లకు పాల్పడుతున్నారు. దీంతో మారుమూల గ్రామాలు మత్తులో జరుగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము బెల్ట్ షాపు యజమానులు సొమ్ము చేసుకుంటున్నారు.

**పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు..**

ముఖ్యంగా ఎన్నికలవేళ గ్రామాల్లో శాంతిభద్రతలు పరిరక్షించేందుకు గ్రామాల్లో బెల్ట్ షాపులను అరికట్టాల్సిన పోలీస్ శాఖ చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో ఈ దందా యదేచ్ఛగా కొనసాగుతుంది. ప్రతి మండలంలో దాదాపుగా 200 పైగా బెల్ట్ షాపులు ఉన్నాయి. వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి తాను ఇష్టాను రీతిలో నిబంధనలు విరుద్ధంగా గ్రామాలలో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు.బెల్ట్ షాపుల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. మరింత ఆదాయం పెంచుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వము బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తుందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంలో మహిళల నుండి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో కోట్ల రూపాయలలో అమ్మకాలు జరుగుతున్నాయి. వైన్స్ యజమానులు ఎక్సైజ్ అధికారుల అండదండలతో ప్రతి మండలంలోని అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. పైకి మాత్రం పేరుకు కిరాణా షాప్ నడుస్తున్న లోపల మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు మరోపక్క గ్రామాలలో ఉన్న బెల్టు షాపులపై దాడులు చేయవద్దని అందుకు ప్రతిగా ప్రతి నెల ఎక్సైజ్ సిబ్బందికి మరియు పోలీస్ శాఖకు డబ్బులు ఇస్తున్నట్లు సమాచారం. పేరుకు మాత్రం ఎక్సైజ్ సిబ్బంది అడపాదడపా తూతూ మంత్రంగా దాడులు జరిపి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో రోజురోజుకు గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా సాగుతుండడంతో సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు పోలీస్ శాఖ సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్ట్ షాప్ లను అరికట్టి గ్రామాలు శాంతియుతంగా ఉండేటట్లు చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**ఎక్సైజ్ సీఐ. రజిత..**

ఈ విషయంపై ఎక్సైజ్ సీఐ ని వివరణ కోరగా గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. తాము ప్రస్తుతం సార్ లిక్కర్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని త్వరలో గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై దాడులు చేసి బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు కి సన్మానం

### న్యాయవాద వృత్తి ఎంతో ఉత్తమం



దేవరకొండ ఏప్రిల్ 2 జనంసాక్షి:
దేవరకొండ కోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సినియర్ న్యాయవాది గాజుల ఆంజనేయులును దేవరకొండ పద్మశాలి ప్రొఫెషనల్ మరియు ఆఫిషల్ పోపా దేవరకొండ తరపున ఉపాధ్యక్షులు, మాజీ అధ్యక్షులు అంకం చంద్రమౌళి, వనం బుచ్చయ్యలు శాలువతో సత్కరించి ఆత్మీయ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అంకం చంద్రమౌళి మాట్లాడుతూ పోపా దేవరకొండ సభ్యులు అడ్వకేట్ గాజుల ఆంజనేయులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కావడం మాకు గర్వకారంగా ఉందని,న్యాయవాద వృత్తి ఎంతో విలువలతో కూడుకున్నదనీ అన్నారు.సీనియర్ న్యాయవాదులు కష్టపడి నైపుణ్యాలు పెంపొందించు కొని వృత్తిలో రాణించాలని కోరారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ మా పోపా వారి సన్మానంతో నా బాధ్యత పెరిగినది అన్నారు.ఈ కార్యక్రమంలో బి సి జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్. శ్రీనివాస్ గౌడ్ మరియు సభ్యులు పాలుగోన్నారు.

## పదవి ఉన్నలేకున్నా ప్రజా క్షేత్రంలోనే ఉంటా

### డాక్టర్ దుదిమెట్ల బాలరాజ్ యాదవ్

ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 2 (జనంసాక్షి)
భువనగిరి పార్లమెంటు పరిధిలో రేణక ఎల్లమ్మ మరియు స్వర్ణ గిరి దేవాలయాలను సందర్శించిన మాజీ గొర్రెల మేకల పెంపకం దారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ అనంతరం పలు నియోజకవర్గాల నుంచి విచ్చేసిన అభిమానులతో ఇష్టాగోష్టి చర్చించారు బాలరాజ్ యాదవ్ ఎంపి టికెట్ వస్తుంది అని ఆశించి బాధపడుతున్న కార్యకర్తలను నిరాశ పడవద్దు అని ముందు ముందు పెద్ద పదవిలొ తాను ఉంటానని కేసిఆర్ అండ తనకు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు కెసిఆర్ మాటె తనకు వేధ వాక్కు అని పెర్కొన్నారు అతి బీధ రైతు కుటుంబంలో పుట్టిన తాను ఇప్పుడు తెలంగాణ ఉద్యమ చరిత్రలో తనకంటూ కొన్ని పేజీలు లిఖించి ఉన్నాయి ఇప్పుడు వందలాది కార్యకర్తలు అభిమానం తన వెంట ఉందన్నారు ఇంతకు మించిన కిర్తి తనకు ఎక్కడ ఉండదు పదవి ఉన్నా లేకున్నా ఎల్లప్పుడూ ప్రజా క్షేత్రంలోనె ఉంటాను కార్యకర్తలు ఎవరూ కూడా అధైర్య పడవద్దు అని సూచించారు రెట్టించిన ఉత్సాహంతో రానున్న ఎంపి ఎలక్షన్స్ లొ బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో పాల్గొని పార్టీ విజయంలొ కీలక పాత్ర పోషించాలని సూచించారు.ఈ సమ్మేళనానికి భువనగిరి పార్లమెంటు లోని ఆలేరు నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సైదులు యాదవ్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్ళారు.



## వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**కోదాడ టౌన్ ఏప్రిల్ 02 (జనంసాక్షి):**
కోదాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పరిశీలించారు.ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య మరియు ఆరోగ్య శాఖ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ వడదెబ్బ గురించి ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. వడదెబ్బ లక్షణాలు తీసుకోవలసిన జాగ్రతల గురించి వివరించారు.వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రత, వేడిగాలులు కారణంగా వడదెబ్బ (సన్ స్ట్రోక్), డీహైడ్రేషన్ వచ్చే అవకాశం ఉందని,సాధారణంగా వచ్చే వ్యాధులు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకమే అని అన్నారు.వడదెబ్బ లక్షణాలు ముఖ్యంగా చెమట పట్టకపోవడం,వణుకు పుట్టడం లాంటివి ఉంటాయని,వేసవికాలంలో నీరు, పళ్ళ రసాలు, కొబ్బరినీళ్ళు,మజ్జిగ ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి అని కోరారు. లేతవర్ణం, తేలికైన,కాటన్ దుస్తులు ధరించాలని,రోజూ కనీసం 15 గ్లాసుల నీళ్ళు త్రాగాలని పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వటం అవసరమని,ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితి వచ్చినవారికి ప్రథమ చికిత్స వెంటనే చేయాలని, దగ్గర్లోని ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు.వడ దెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడగల ప్రదేశానికి చేర్చాలని,చల్లని నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరం తుడవాలని,శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చే వరకు చేస్తుండాలని,ఫ్యాను గాలి చల్లని గాలి తగిలేలా ఉంచాలని,ఉప్పు కలిపిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిగిన గ్లూగోజు ద్రావణం లేదా ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణము (ఓ.ఆర్.ఎస్.) త్రాగించవచ్చని,వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించకూడదని తెలిపారు.వీలయినంత త్వరగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి విజయకుమార్,సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తులాభారం



చింతపల్లి ఏప్రిల్ 02(జనం సాక్షి) చింతపల్లి మండలం గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్ కొండపైన ఉన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మాల్ వెంకటేశ్వర స్వామి కొండపైన జాతర సందర్భంగా వేద బ్రాహ్మణులు చేత వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . మంగళవారం వెంకటేశ్వర స్వామి కొండపైన. శ్రీ శివానంద స్వామివారికి తులాభార కార్యక్రమంవిశేష హోమములు, పూజలు కళ్యాణోత్సవములు, భజనలు, పారాయణములు, ప్రవచనములు, అన్నదానం పూర్ణాహుతి కార్యక్రమాలు అంగ రంగా వైభవంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో ఆలయ చైర్మేన్ వురే లక్ష్మణ్ ,గుప్త,మద్దెల కృష్ణ,కొడుదూటి లక్ష్మమ్మ, చేపూరినారాయణచారి, గడ్డం ఆంజనేయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం చెల్లించాలి

### జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మాజీ ఎమ్మెల్యేలు



దేవరకొండ జనం సాక్షి ఏప్రిల్ 2
నల్లగొండ జిల్లా కేంద్రంలోని, కలెక్టర్ కార్యాలయం నందురాష్ట్ర బి.ఆర్.యస్ పార్టీ పిలుపు మేరకుజిల్లా రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నల్లగొండ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి,నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, చిరుమర్తి లింగయ్య,కలిసి సాగు నీరు లేక ఎండి పోయిన పంట పొలాలకు రైతులకు నష్టపరిహారం పంటకు మద్దతు ధర క్వింటాలకు 500 రూపాయలు చెల్లించాలని వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం తరుపున రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ నేతలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన వీరుడు సర్వాయి పాపన్న



**పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి: ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్**

**తుంగతుర్తి ఏప్రిల్ 2 (జనం సాక్షి):**
రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు, జాగీర్దాల అరాచకాలను సహించలేక కడుపుమండి కత్తి పట్టిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తుంగతుర్తి ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్ అన్నారు. సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని 365 జాతీయ రహదారి పక్కన ఉన్న పాపన్న విగ్రహానికి గౌడ సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, గౌడ సంఘం నాయకులు గడ్డం ఉప్పలయ్య, రమేష్ గౌడ్, పులుసు ఉప్పలయ్య, తీగల వెంకన్న, పులుసు వెంకటనారాయణ గౌడ్, గోపగాని శ్రీనివాస్ గౌడ్, గోపగాని వెంకన్న గౌడ్, తొట్ల సుధాకర్ గౌడ్, పాలకుర్తి వీరయ్య, చిర్ర నరేష్, పోదేటి లతీఫ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**బహుజన వీరుడు సర్వాయి పాపన్న**

గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ కొండ సైదయ్య గౌడ్ ,ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు, కారింగుల అంజన్ గౌడ్ లు అన్నారు. సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా మంగళవారం





కోదాడ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం

గౌడ్ గడ్డం దశరథ గౌడ్ దంతురి వెంకటేశ్వర్లు గౌడ్ నాతి రాజు గౌడ్ లోడి శంకర్ గౌడ్ బొడిగే వెంకన్న బూడిద నాగరాజు రంగ స్వామి నాతి కృష్ణమూర్తి నాతి బాలరాజు పరకాల నర్సయ్య పరకాల నారాయణ లోడి శ్రీనివాస్ రంగ శేఖర్ రాంబాబుసత్తయ్య మల్లేష్ వెంకటయ్య భాస్కర్ భిక్షపతి శేఖర్ నరహరి రాజు గణేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



**మర్రిగూడ లో..**
మర్రిగూడ మండల కేంద్రంలో బస్ స్టాప్ దగ్గర ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికీ 315 వ,వర్ధంతి సందర్భంగా మర్రిగూడ మండల అన్ని గ్రామాల గౌడ సంఘం నాయకులు. బహుజనవాదులు పాల్గొనడం జరిగింది,



మండలంలోని కక్కిరేణి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుండాల మల్లేష్ , ఈదులకంటి గణేష్ , చింతల నరేందర్ , కన్నెబోయిన యాదయ్య , మల్లేష్ , వేముల సుధాకర్ ,






**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చత్రపతి శివాజీ 134వ వర్ధంతి వేడుకలో పాల్గొన్న సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్**

**కోదాడ టౌన్ లో..**
కోదాడ పట్టణంలోని సంత ఎదురుగా సర్దార్ సర్వాయి పాపన్న 134వ వర్ధంతి వేడుకలు స్థానిక గౌడ సంఘ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొండా సైదయ్య గౌడ్,మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్,మరికంటి లక్ష్మణ్ గౌడ్,సంపేట ఉపేందర్ గౌడ్,ఉయ్యాల నర్సయ్య, మొలుగురు నాగరాజు,మేకపోతుల సత్యనారాయణ గౌడ్,పుట్ట వెంకటేశ్వర్లు గౌడ్,బండి శ్రీనివాస్ గౌడ్,కేశగాని రమేష్,సంపేట నరేష్ గౌడ్,మండవ నరసింహారావు,ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ, రురల్లో..**

ఎదురుగా సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమంలో వారు ఇరువురు పాల్గొని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మరికంటి లక్ష్మణ్, గౌడ సంఘ నాయకులు,విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్**

**ఆత్మకూర్ (ఎం) లో..**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన గౌడ సంఘం నాయకులు గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను ఏకంచేసి తనకున్న కొద్దిపాటి సైన్యంతో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి బడుగు బలహీనర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్ రంగ సత్యనారాయణ

మర్రిగూడ మండల గౌడ సంఘం అధ్యక్షులు పందుల రాములు గౌడ్ మాట్లాడుతూ మొగల్ పాలకులఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్యస్థాపన చేసిన ఒక యోధుడు రాచరికవ్యవస్థ నీడలు జమీందార్లు జాగీర్దార్లు అరాచకాలను తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ పిఎసి చైర్మన్ పందుల యాదయ్య గౌడ్, మర్రిగూడ మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్. జై గౌడ్ జిల్లా నాయకులు వల్లపు కేశవ గౌడ్. జమ్ముల వెంకటేష్ గౌడ్. కొంపెల్లి నాగరాజుగౌడ్ వెంకటంపేట బాలయ్య గుణిగంటి యాదయ్య మాధగోని.మహేష్ గౌడ్. సుంకరి మల్లేష్ గౌడ్. అంబాల రవి గౌడ్.నాగిళ్ల మారయ్య. ఐతగోని అంజి గౌడ్. కొలుకులపల్లి యాదయ్య. ప తంగి సుధాకర్ గౌడ్. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రాజేందర్ నాయక్. గునిగంటి వెంకటేష్ గౌడ్. చామకూరి ముత్తిగౌడ్. ఐతగోని శ్రీరాములు గౌడ్ మరియు. బహుజన.సబ్బండ కుల సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

**రామన్నపేటలో**

శివరాం తదితరులు పాల్గొన్నారు.

**టేకులపల్లి లో..**
భద్రాద్రి కొత్తగూడెం టేకులపల్లి మండలం బొమ్మనపల్లి గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షులు నలమాసు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన బహుజన విప్లవ వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వర్ధంతిని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్, నల మాసు శంకర్ గౌడ్, బుర్ర ధర్మయ్య గౌడ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో యాసారపు నరసయ్య గౌడ్, కోరుకొప్పుల వెంకన్న గౌడ్, బొమ్మెర ప్రసాద్ గౌడ్, బుర్ర మోహన్ రావు గౌడ్, వల్లాల రామారావు గౌడ్, యా సారపు జానయ్య గౌడ్, మొగల గాని రాజు గౌడ్ , నలమసు మల్లేశం గౌడ్ ,బండి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

---

## విధులను పక్కనపెట్టి ఇసుక, మట్టి మాఫియాతో కలిసి విధులుల్లో తప్పతాగిన ఏఎస్సై..



చేరుకుని ఈ తంతును తమ కెమెరాల్లో బంధించారు. మద్యం, డబ్బు అక్రమంగా తరలిపోకుండా చూడాల్సిన బాధ్యత గల పోలీసులు ఇలా విధుల్లో ఉండి అక్రమార్కులతో కలిసి మద్యం సేవించడం ఏమిటని స్థానికులతో పాటు పలువురు అసహనంతో ముక్కున వేలేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా గతంలో బూర్గంపహాడ్ పోలీస్టేషన్లో గంజాయి చోరీ ఘటనలో ఓ కానిస్టేబుల్ పాత్ర ఉందని తెలియడంతో ఆ కానిస్టేబుల్ పై కేసునమోదు చేసి రిమాండ్ కు తరలించారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో పోలీసుశాఖలో ఏఎస్సైగా పనిచేస్తున్న వ్యక్తి విధుల్లో ఉండి మద్యం సేవించడాన్ని ప్రజలు తప్పుపడుతూ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పలు సమస్యలు మంత్రి తుమ్మల దృష్టికి

ఆళ్లపల్లి, ఏప్రిల్ 2 ( జనం సాక్షి)
పలు సమస్యలపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహమ్మద్ అతహార్ మంగళవారం ఇల్లందు పట్టణంలో మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలకు ,సంబంధించిన వినతి పత్రాలను అందజేశారు. మండల ఆళ్ళపల్లి, మామకన్ను గ్రామాల మధ్యలో నిలిచిపోయిన బ్రిడ్జి పిల్లర్స్ లెవెలో ఉన్నాయని, మర్కోడు , రేగళ్ళ గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ఈ మార్గం ద్వారా మేడారం, మణుగూరు, పినపాక,ములుగు,మహబాద్, పట్టణాలకు వెళ్లే ప్రయాణీకులకు దగ్గరగా ఉంటుందని, అలాగే ఆళ్ళపల్లి, అనిశెట్టిపల్లి నడుమ 35 కిలోమీటర్ల మేర సింగిల్ రోడ్డు ఉండడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఈ 35 కిలోమీటర్లు డబుల్ రోడ్డు మంజూరు చేయాలని, మండలంలో నూతన సీసీ రోడ్లకు సుమారు కోటి రూపాయలు మంజూరు చేయాలని, ఇల్లందు నుండీ మర్కోడు గ్రామం వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, గతంలో కిన్నెరసాని వాగుపై బ్రిడ్జి లేకున్నా బస్సు సౌకర్యం ఉండేదని దానివల్ల ఖమ్మం ఇల్లందు మహబూబాద్ వెళ్లే వారికి ప్రయాణం సులువుగా ఉండేదని, బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు కొత్తగూడెం నుండి తిరిగి వెళ్లాలంటే సమయం వృధా అవుతోందని ,సంబంధిత అధికారులు చర్యలు తీసుకునేలా చూడాలని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రాన్ని అందజేశారు .ఈ కార్యక్రమంలో ఇల్లందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరయ్య, గౌరిశెట్టి సత్యనారాయణ, మోజేష్ (మోతిరి), తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు స్వీట్ ప్యాకెట్లను పంపిణీ చేసిన జియం

టేకులపల్లి, ఏప్రిల్ 2 (జనం సాక్షి):
ఇల్లందు ఏరియా కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 30 లక్షల టన్నులకు గాను 30 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తిని నూటికి నూరు శాతం సాదించినందుకు మంగళవారం ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ కార్మికులకు స్వీట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు లక్ష్యం అధిగమించడంలో కోయగూడెం ఉపరితల గని కీలక పాత్ర పోషించడంతో పాటు మిగిలిన అన్ని ఏరియాల కంటే ఇల్లందు ఏరియా ప్రథమ స్థానం లో నిలిపిందని అన్నారు. అదేవిధంగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు,ఉద్యోగులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు జి.యం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో 2024-25 ఆర్థిక సంవత్సర లక్ష్యాన్ని సైతం అధిగమించాలని సూచించారు. అదేవిధంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పై అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని, రక్షణతో



కూడిన ఉత్పత్తి సాధించి సింగరేణి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని కోరారు.ఈ కార్యక్రమం లో యస్ ఓ టూ జియం మల్లయ్య, ఎ.జియం(ఐడి) గిరిధర్ రావు, డి.జి.యం(పర్సనల్) జి.వి మోహన్ రావు, ప్రాజెక్ట్ అధికారి వి.శ్రీనివాస్, కాలరీ మేనేజర్ సౌరబ్ సుమన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివ శంకర్, సేఫ్టీ ఆఫీసర్ రాజు, డి.వైపియం కృష్ణ , గుర్తింపు సంఘం నుండి యం.డి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం తరుపున బి.నాగేశ్వరరావు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు..

# కే ఓసి లో గ్లోబల్ టెండర్ రద్దు చేయాలి

## టిప్పర్ ఓనర్ల డ్రైవర్ల పొట్ట కొట్టే టెండర్ ని వెనక్కి తీసుకోవాలి

## మోటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాయం వెంకన్న, జరుపుల సుందర్




టేకులపల్లి, ఏప్రిల్ 2 (జనంసాక్షి): కోయగూడెం ఓసి నుండి ఇల్లందు సిఎస్ పి కి బొగ్గు రవాణా చేస్తున్న టిప్పర్ల టెండర్లను సాధారణ టెండర్ గా పిలవాలని, గ్లోబల్ టెండర్ పద్ధతిని విరమించుకోవాలని మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు జరుపుల సుందర్ కోరారు. మంగళవారం కే ఓ సి లారీ యార్డులో టిప్పర్ డ్రైవర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే గ్లోబల్ టెండర్ ను శ్రీదేవి ట్రాన్స్పోర్ట్ తీసుకున్నదని దీనిని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. టేకులపల్లి మండలంలోని నిరుద్యోగ యువకులు టిప్పర్లను కొనుగోలు చేసుకుని డ్రైవర్స్అండ్ ఓనర్స్ గా కొనసాగుతున్న నిరుపేద టిప్పర్ ఓనర్స్ పై ఈ టెండర్లు వారి జీవనోపాధిని దెబ్బతీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రంగా వారి జీవితాలపై భారంగా మారి ఉండడంతో గ్లోబల్ టెండర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టిప్పర్లపై డ్రైవర్స్,క్లీనర్లుగా ఎంతోమందికి ఉపాధి కల్పిస్తుందని వారందరూ ఈ గ్లోబల్ టెండర్ తో వీధిపాలు అయ్యే పరిస్థితి ఉన్నదని,వెంటనే సింగరేణి ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని 2003 నుంచి ఈ ఓసిని నమ్ముకుని టిప్పర్లు ద్వారా జీవనోపాధిగా ఆధారపడుతున్న ఓనర్లను డ్రైవర్లను క్లీనర్ల కుటుంబాలను కాపాడాలని కోరారు.




## ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి : ఎంపీడీవో రామకృష్ణ.

### - ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ

పినపాక, మార్చి 02,(జనం సాక్షి):
సమాజంలో ప్రతి ఒక్కరికి ఓటు వజ్రాయుధం, ఎంతోమంది త్యాగధనుల పోరాటపరితంగా ఓటు హక్కు ఎంతో కీలకం అని ,ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు మాత్రమే ఉంది అని ఓటును చాలామంది ఎన్నికల ప్రక్రియగా రాజకీయ తంతుగా భావిస్తున్నారని ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని దేశ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఓటు హక్కు ద్వారా ప్రజలే పాలకులవుతారని పినపాక ఎంపీడీవో రామకృష్ణ తెలియజేశారు. మంగళవారం పినపాక మండల కేంద్రంలో ఓటు వినియోగం పై ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీవో జ్యోతి హాజరై శ్రీ శక్తి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పినపాక మండల కేంద్రం నుండి బయ్యారం క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు.ఓటు వజ్రాయుధం అంటూ ఓటును అమ్ముకోవద్దంటూ స్థానికులు నినాదాలు చేశారు. ఓటుకు ఉన్న విలువను తెలియజేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటు మీ భవిష్యత్తు అంటూ ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈ .బయ్యారం సెక్రటరీ జైపాల్ రెడ్డి, ఏపీఓ వీరభద్ర స్వామి, ఐకెపి వివోలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మండల కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 2 (జనంసాక్షి)
మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు పోలేపాక గణేష్ ప్రశాంత్ నానమ్మ పోలేపాక సత్తెమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారి పార్థివ దేహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పూలమాలలు వేసి నివాళు లుఅర్పించారు అనంతరం మృతురాలి కుటుంబానికి 5000 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగానీ మల్లేశం తాజా మాజీ వార్డ్ మెంబర్ కోరే మల్లేష్ నాయకులు జన్నాయికోడె యుగంధర్ దొంతరబోయిన భాస్కర్ మల్లం మనిదీప్ మొలుగూరి రాజు తొండల అనిల్ లోడి మహేష్ ఉగ్గె ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## బయోసిడ్ 899 వరి విత్తనం రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 2 (జనంసాక్షి)
అధిక దిగుబడి ఇచ్చే వరి విత్తనం బయోసిడ్ 899 అని కంపెనీ టిఎం సధాకర్ అన్నారు.ఈ సందర్భంగా వారు గొర్ల జంగీర్ పొలంలో బయోసిడ్ 899 వరిని రైతులు అందరూ పరిశీలించారు వారు మాట్లాడుతూ బయోసిడ్ 899 విత్తనం అనే రకం బాగున్నది దిని ద్వారా అధిక దిగుబడి వస్తుంది అలాగే తాలు గింజ లేకుండా బరువు కూడా బాగా వస్తుంది అని తెలిపారు బయోసిడ్ 899 విత్తనాలు మళ్ళీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రిటేలర్స్ బయోసిడ్ ఎండిఓ అనిల్ నవీన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.




# ఓటు ఒక వజ్రాయుధం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

## మహిళా సమైక్య సభ్యుల ర్యాలీ, ప్రతిజ్ఞలు

టేకులపల్లి,ఏప్రిల్ 2 (జనం సాక్షి): ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలని, ఓటు ఒక వజ్రాయుధం అంటూ టేకులపల్లి మండలంలో మహిళా సమైక్య సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం టేకులపల్లి గ్రామపంచాయతీలో ర్యాలీలు నిర్వహిస్తూ, ప్రతిజ్ఞలు చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు టేకులపల్లి మండలంలో అన్ని గ్రామ పంచాయతీ పరిధిలోని ఉన్న సర్ఫ్ మహిళా సమాఖ్య సభ్యులందరూ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని తీర్మానం చేసుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో ఓటు హక్కు లేని వారి అందరికీ ఓటు హక్కు కల్పించే విధంగా ప్రచారం చేయడం, అలాగే ఓటు యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికి వివరించి ప్రతి ఒక్కరూ వినియోగించుకునే విధంగా కృషి చేయాలని మహిళా సమాఖ్య సభ్యులు తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో నిష్పక్షపాతంగా నిజాయితీగా భయం లేకుండా కులమత బేధం లేకుండా ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని సభ్యులందరూ ముక్తకంఠంతో నినాదించడం జరిగింది. టేకులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక మండల పరిషత్ పంచాయతీ అధికారి గాంధీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కోవాలని ఆశించారు. తద్వారా మంచి ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించు కోవచ్చు అని మంచి నాయకుల ను ఎన్నుకొని మన భవిష్యత్ తరాలకు మంచి అభివృద్ధిని చేకూర్చే విధంగా పాల్పడాలని మహిళా సమైక్య సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాన్ ఫామ్ ప్రాజెక్ట్ మేనేజర్ నాగజ్యోతి మాట్లా డుతూ మహిళలందరూ ఏకమై నిజాయితీగా నిష్పక్షపాతంగా భయం గాని రాగద్వేషాలు లేకుండా ఓటు హక్కును వినియోగించడం ద్వారా భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే కాకుండా భారత దేశ అభివృద్ధి కోసం పాటు పడాలని ఆమె ఆకాంక్షించారు. మండల ఏపీఎం రవికుమార్ మాట్లాడుతూ భారతీయ ప్రజాస్వామిక వ్యవస్థలో రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని రానున్న పార్లమెంటు ఎలక్షన్లలో ప్రతి ఒక్క మహిళ వారి ఓటు హక్కును వినియోగించుకొని అత్యధి కంగా ఓటింగ్ శాతాన్ని పెంచడం కోసం కృషి చేయాలని సభ్యులకు సూచించారు. రానున్న ఎన్నికల్లో మహిళలకు సమాఖ్య సభ్యులు వికలాంగులను వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ తో అందర్నీ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి సి లతో పాటు వివోఏలు గౌసియా పావని అనిత రజిత గ్రామ సమాఖ్య ప్రతినిధులు మండల పరిషత్ అధికారులు గ్రామ సెక్రెటరీ అంగన్వాడి టీచర్లు బిఎల్వోలు పాల్గొన్నారు.






## పోలింగ్ విధులపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి


### జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

తుంగతుర్తి ఏప్రిల్ 2 (జనంసాక్షి): పోలింగ్ విధుల నిర్వహణపై పిఓలు ఏపీవోలు నిర్లక్ష్యం వహించకుండా ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో 2024 సాధారణ ఎన్నికల సందర్భంగా పిఓలకు ఏపీవో లకు నిర్వహించిన రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని వారికి అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఈవీఎంల పనితీరు ఎన్నికల నియమావళి పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా మాక్ పోల్ నిర్వహణ. కంట్రోల్ యూనిట్. వివి ప్యాట్ ల ఉపయోగ తో పాటు ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని పోలింగ్ బూతులలో సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని కోరారు ఎన్నికల నియమావళి విధులపై మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు రమణారెడ్డి. అమీన్ సింగ్ తో డిప్యూటీ తాసిల్దార్. తోపాటు అధికారులు పీవోలు ఏపీవోలు పాల్గొన్నారు.



## నేటి నుండి గట్టు మైసమ్మ తల్లి జాతర ఉత్సవాలు..

చింతపల్లి ఏప్రిల్ 02 (జనంసాక్షి): చింతపల్లి మండల కేంద్రంలో చరిత్ర గల గట్టు మైసమ్మ తల్లి జాతర ఉత్సవములు 3వ తేదీ నుండి ప్రారంభమై 5వ తేదీ వరకు కొనసాగుతాయి. జాతర ఉత్సవములో అమ్మవారి పూజలు, బోనాలు, జాతర, పలహారపు బండ్లు, వనవాసం, అన్నదానం, కార్యక్రమాలు నిర్వహిస్తారు. అమ్మవారు కోరిన కోరికలు తీర్చే మైసమ్మ తల్లి గా పేరుగాంచిన ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తారు,. ఈ ఆలయం హైదరాబాద్ నాగార్జునసాగర్ ప్రధాన రహదారి పక్కన ఉండడంతో భక్తులు మొక్కిన కోరికలను శని ఆదివారాల్లో తీర్చుకుంటారు. ఈ జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని ఆలయ నిర్వాహకులు గండికోట చంద్రశేఖర్ తెలిపారు.



## గ్రామపంచాయతీ కార్మికుల గత నాలుగు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

చందంపేట జనం సాక్షి ఏప్రిల్ 2 గ్రామపంచాయతీ కార్మికుల గత నాలుగు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి.. నూనె రామస్వామి చందంపేట మండలం ఎంపీడీవో కి గ్రామపంచాయతీ కార్మికుల నాలుగు నెలలుగా వేతనాలు లేకపోవడంతో వారి యొక్క కుటుంబాలు ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఎదురుకుంటున్నారని కావున పెండింగ్ వేతనాలు వెంటనే ఇచ్చి ప్రతి కార్మికునిగా గ్రామపంచాయతీలో 9,500 వేతనం ఇవ్వాలని కొన్ని గ్రామపంచాయతీలలో కార్మికునికి నెలకు 2500 4000 ఇస్తూ వారిని శ్రమదోపిడి చేస్తున్నారని అందరికీ సమాన వేతనాలు వారికి న్యాయం చేయాలని ప్రతి కార్మికునికి ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్ ఇవ్వాలని హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు పెండింగ్ వేతనాలు విడుదల చేయకపోతే ఈ ఏప్రిల్ 10 నుంచి నిరవధికంగా ధర్నాలు చేయడం జరుగుతుందని అధికారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలనాయకులు భోజయ్య ఇద్దయ్య నల్ల దేవరాజ్ పూనా సందీప్ జంగయ్య అంజమ్మ కవిత తదితరులు పాల్గొన్నారు.



## పేదల పక్షాన నిత్యం పోరాడే సిపిఎం అభ్యర్థి జహాంగీర్ ను గెలిపించండి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి




రామన్నపేట, ఏప్రిల్ 2 (జనంసాక్షి): పేద ప్రజల పక్షాన నిత్యం పోరాడే సిపిఎం పార్లమెంటు అభ్యర్థి యం.డి జహాంగీర్ ను ఆదరించి గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జహంగీర్ చిన్న తనం నుండే రామన్నపేట ప్రాంతంలో విద్యార్థి సంఘం నుండి ఎదిగి ప్రజానాట్యమండలి డివిజన్ కార్యదర్శిగా అనేక గ్రామాల్లో కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యం చేశాడు. అక్షర కళాయాత్ర ద్వారా అనేక మంది కి చదువును నేర్పించి గ్రామీణ కళాకారులను తయారు చేశాడు. ఇరవై ఐదు సంవత్సరాల వయసులోనే మునిపంపుల గ్రామానికి సర్పంచ్ గా గెలిచి మండలంలో ఆదర్శగ్రామంగా నిలిపి అభివృద్ధి చేశాడు. రామన్నపేట సిపిఎం డివిజన్ కార్యదర్శిగా ఈ ప్రాంతంలో ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలకోసం,కూలీ రేట్ల పెంపు కోసం ,సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నడిపాడు. ధర్మారెడ్డి,పిలాయిపల్లి కాల్వల సాధన కోసం,మూసీ నది ప్రక్షాళన ,సమగ్ర అభివృద్ధికోసం అనేక సార్లు పాదయాత్రలు నిర్వహించి ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించాడు. ముప్పై ఐదు సంవత్సరాలుగా ప్రజలే ప్రాణంగా ఉంటూ పేదల గొంతుకగా నిలిచే కమ్యూనిస్టు పార్టీకి సారధ్యం వహిస్తూ భువనగిరి పార్లమెంటుకు సిపిఎం అభ్యర్థిగా నిలబడుతున్న జహంగీర్ ను రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని,మానవ విలువల్ని ధ్వంసం చేస్తున్న బిజెపిని ఓడించి కష్టజీవుల పక్షం నిలిచే సిపియం అభ్యర్థిని ఆదరించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, ఎంపీపీ నాగటి ఉపేందర్,మండల కార్యదర్శివర్గ సభ్యులు గాదె నరేందర్,గన్నెబోయిన విజయభాస్కర్,పిట్టల శ్రీనివాస్,పల్లె సత్యం,అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్షేత్రపాలకుడికి పంచామృత అభిషేకము



హుజూర్ నగర్, ఏప్రిల్ 2 (జనంసాక్షి): మండలంలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దేవాలయం నందు మంగళవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారా చార్యుల ఆధ్వర్యంలో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది జి గోవింద్ రెడ్డి, వై. కిరణ్ గౌడ్, వై. రమేష్, వై. ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు, భక్తురాండ్లు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు

రామన్నపేట, ఏప్రిల్ 2 (జనంసాక్షి) కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు గౌడ సంఘ సభ్యులు సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం తక్షణమే ఐదు వేల కోట్లు కేటాయించి వృత్తి రక్షణలో భాగంగా సేఫ్టీ మోకులు ఇవ్వాలని ప్రతి గ్రామంలో ఐదు ఎకరాల భూమి ప్రభుత్వము కేటాయించి ఈత మరియు తాటి చెట్లను పెంచాలని పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియా చెల్లించాలని, నూతన సభ్యత్వాలు ఇవ్వాలన్నారు. గ్రామ పంచాయతీల వారిగా సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాయకులు కూనూరు మల్లేశం మండల నాయకులు సురివి హరిబాబు గీత పనివారాల నాయకులు బాలగోని మల్లయ్య మండల అధ్యక్షుడు గంగాపురం వెంకటయ్య న్యాయవాది కునూరు శ్రీనివాసు, మునుకుంట్ల లెనిన్, కూనూరు కృష్ణయ్య, గంగాపురం యాదయ్య, నోముల వెంకటేశం, వీరమల్ల లక్ష్మీనారాయణ, బైరు రమేష్, కునూరు ఆంజనేయులు, గుండు లింగయ్య, బోయపల్లి రామలింగయ్య, కూనూరు సాయి, బాలగోని నరసింహ, ఎర్ర మహాలింగం, బత్తిని రాజు, గంగాపురం సైదులు, సురవికృష్ణ, పోలగోని నరసింహ, అంతటి మల్లేశం, గంగాపురం చిన్నయాదయ్య, బత్తుల సత్తయ్య, కల్లూరి మల్లేశం, వీరమల్ల రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు రూ.25 వేల నష్టపరిహారం.. రూ.500 బోనస్ ఇవ్వాలి

### అన్నదాతకు అండగా బీఆర్ఎస్ ఉద్యమ బాట

### కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): రెండు రోజుల క్రితం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ పిలుపు మేరకు రైతులను ఆదుకోవాలని, పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలని, ధాన్యానికి రూ.500 బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ హామీలు అమలు చేయాలని కోరుతూ మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సారథ్యంలో మంగళవారం కలెక్టరేట్ లో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ నీరు, విద్యుత్ నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ అసమర్థత వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని అన్నారు.సర్కార్ అలసత్వం వల్ల జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు.దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.నీళ్లన్నా రైతులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ,జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్,ఎంపీపీలు నెమ్మాది బిక్షం, మర్ల చంద్రారెడ్డి, జడ్పిటిసి జీడి బిక్షం, రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, సింగిల్ విండో చైర్మన్ కొనతం సత్యనారాయణ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్ , తూడి నరసింహారావు, బత్తుల ప్రసాద్ , ముదిరెడ్డి అనిల్ రెడ్డి, యాదగిరి ముదిరాజ్ , ఎలక వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై అధికారులకు పూర్తి అవగాహన, శిక్షణా కార్యక్రమం

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 2(జనంసాక్షి)
పోలింగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తి అవగాహన కలగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాలల్లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పాలేరు, మధిర, సత్తుపల్లి సెగ్మెంట్ ల, ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాలలో ఖమ్మం, వైరా నియోజకవర్గ పీవో, ఏపీవో లకు శిక్షణా కార్యక్రమ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగులో 50 కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు ఫారం-12ఏ, ఫారం-12 ద్వారా ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోస్టల్ బ్యాలెట్ లు పొంది, ఖచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్ యాప్ లను డౌన్లోడ్ చేసుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా ఏవేని పొరపాట్లు ఉంటే సరిదిద్దుకొని, ఎన్నికల నిర్వహణ వంద శాతం విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. శిక్షణ కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ఇవిఎం యంత్రాలతో హాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రం సింగ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, మదన్ గోపాల్ తహశీల్దార్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం

నేరేడుచర్ల (జనంసాక్షి):
నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని కల్లూరు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బియ్యాల వెంకట నరసయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు వెంకట నరసయ్య మాట్లాడుతూ పిల్లలు చదువు ద్వారా అవగాహనను, ఆలోచనను జ్ఞాపకశక్తిని పొందుతారన్నారు. చదువు ద్వారా సాధించలేనిది ఈ ప్రపంచంలో ఏదీ లేదని చదువు ద్వారా ఏదైనా సాధించవచ్చునని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి క్లాస్ నుండి పుస్తక పఠనం స్పష్టంగా చదివిన ఆరుగురు విద్యార్థులకు క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జీలకర రామస్వామి, ఉపాధ్యాయులు గోనే రామారావు, పసుపులేటి వెంకటేశ్వర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక బలగాల కవాతు

మునుగోడు ఏప్రిల్ 02(జనంసాక్షి):
త్వరలో జరగనున్న లోకసభ ఎన్నికల నేపథ్యంలో, మునుగోడు పట్టణ కేంద్రంలో మంగళవారం పోలీసు ప్రత్యేక బలగాలు కవాతు నిర్వహించాయి. ఈసందర్భంగా చండూరు సిఐ సురేష్ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. పార్టీల పేరుతో ఘర్షణలకు పాల్పడొద్దన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టకూడదని ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మునుగోడు ఎస్సై వెంకటేశ్వర్లు, గట్టుప్పల్ ఎస్సై వెంకట్ రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.



# వడదెబ్బపై అవగాహన కల్పించాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లాలో ఎండ తీవ్రత రోజురోజుకు ఎక్కువగా ఉంటున్నందున వడదెబ్బ తగలకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం ఆత్మకూర్(ఎస్) పీహెచ్సీని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నందున వచ్చే వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలందాలని అన్నారు. పిహెచ్సీ పరిధిలో గల గ్రామ ప్రజలకు వడదెబ్బ తగలకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. పీహెచ్సీ లలో ఓపి పెరగాలని, మందుల కొరత లేకుండా చూడాలని, వైద్యులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎక్కువగా వైద్యులు టెలికాన్ఫరెన్స్ నిర్వహించుకోవాలని, అలాగే వైద్యశాలలకు వడదెబ్బ కేసులు వస్తే మెరుగైన వైద్యం అందాలని సూచించారు. జిల్లాలో ఇటీవల జరిగిన పది, ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలందించిన వారిని అభినందించారు. మండలంలోని పిహెచ్సీని, ముఖ్యమైన ప్రాంతాల్లో మహిళా సంఘాలతో కలసి వేసవిలో వచ్చే వ్యాధులు, వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వృద్ధులు, పిల్లలు ఇంటి నుండి బయటకు వెళ్లకుండా చూడాలని అన్నారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కూడా ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. వడదెబ్బతో ఏ ఒక్కరూ కూడా చనిపోకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఏఎన్ఎం, ఆశా వర్కర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ కోటా చలంతో కలసి వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సేవలపై అవగాహన కల్పించారు. తదుపరి మెడిసిన్ స్టోర్, ఓపి రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రూ. 6.50 లక్షల నగదు పట్టివేత..

మణుగూరు, ఏప్రిల్ 02 (జనంసాక్షి):
ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా మణుగూరు మండలంలో నగదు తరలిస్తున్న పలువురిని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. వాహన తనిఖీల్లో భాగంగా కోటా వెంకట అప్పారావు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై రూ .1.50,000 తీసుకెళ్తుండగా మణుగూరు మండలం కమలాపురం క్రాస్ రోడ్ వద్ద తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఇట్ల పుల్లారావు అనే వ్యక్తి వద్ద నుంచి రూ. 5 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు ఒకటే రోజు మొత్తం రూ.6 లక్షల 50 వేల ను ఎటువంటి పత్రాలు లేకుండా నగదు తీసుకెళ్తుండగా సీజ్ చేసి ఎలక్షన్ ఎఫ్ ఎస్ టి కి అందజేశారు. తనిఖీల్లో మణుగూరు సిఐ సతీష్ కుమార్ ,ఎస్ఐ రాజేష్ ,హెడ్ కానిస్టేబుల్ రవి ,కానిస్టేబుల్ సనై ,షమీం పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిబాపూలే అంబేద్కర్ జయంతోత్సవాలు

## ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ దాసరి రాజశేఖర్

ఖమ్మం టౌన్, ఏప్రిల్2(జనంసాక్షి) :మహాత్మ జ్యోతిబాపూలే భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కలిసివచ్చే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కుల, ప్రజా సంఘాలతో కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ దాసరి రాజశేఖర్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాల కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పెల్లూరి విజయ్ కుమార్, దాసరి రాజశేఖర్ లు మాట్లాడుతూ... మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకుగాను జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యయన కమిటీని గౌడ, విశ్వబ్రాహ్మణ, ముదిరాజ్, గంగపుత్ర, ఎస్సీ, ఎస్టీ, బీసీ, కుల, ప్రజా సంఘాలతో ఏప్రిల్ 5న పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటుకు అందరినీ ఆహ్వానిస్తున్నామన్నారు. తద్వారా ఏప్రిల్ 11, ఏప్రిల్ 14న ఖమ్మంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మహాత్మ జ్యోతిరావుపూలే ప్రాంగణంలో మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలకు 9676807984 ను సంప్రదించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పెరుగు వెంకటరమణ యాదవ్, చేకూరి చైతన్య, కొత్త రాంబాబు, రంజిత్ నాయక్, రెడ్డిబోయిన వరలక్ష్మి, ఆకారపు కృష్ణవేణి, గన్నోజు గోవిందమ్మ, వీరమల్ల ఊర్మిళ, పొడగంగి రాంబాబు, కమరగిరి హనుమంతరావు, గద్దె వెంకటరామయ్య, కోలా ప్రవీణ్, నేలాల వంశి, సంకినేని వంశీ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గౌడ్ వర్ధంతి వేడుకలు.

ఖమ్మం ఆర్బి, ఏప్రిల్2(జనంసాక్షి)
సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా లకారం ట్యాంక్ బండపై ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ కార్యక్రమానికి తెలంగాణా గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు . వీరితో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంపతి వెంకటేశ్వర్లు గౌడ్ , జిల్లా కోశాధికారి వద్దకొండ శ్రీనివాస్ గౌడ్ , తెలంగాణా ప్రవేట్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పరసా రమేష్ గౌడ్ , గోపా ఉపాధ్యక్షుడు తోడేటి దుర్గా ప్రసాద్ గౌడ్ , గౌడ సంఘం నాయకులు కృష్ణ గౌడ్ , ఉపేందర్ గౌడ్ , పామర్తి నాగేశ్వరావు గౌడ్ , తోట వెంకటేశ్వర్లు గౌడ్ , ఎరకల కోటి గౌడ్ , ఆలూరి నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు .

# ఎన్నికల నిర్వహణకు ప్రణాళిక ప్రకారం పని చేయాలి

**ఎన్నికల నియమావళిని అమలుచేయడం ముఖ్య విధి**

**వాహనాల తనిఖీలు పక్కగా ఉండాలి**

**జిల్లా అంతటా ఆకస్మిక రైడ్స్ తనిఖీలు చేయాలి**

**ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ. 3.43 కోట్లు**

**-సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**




సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించి, పార్లమెంట్ ఎన్నికల్లో పోలీస్ బందోబస్తు నిర్వహణ యాక్షన్ ప్లాన్ పై ఎస్పీ రాహుల్ హెగ్డే పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశంను మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి పటిష్టంగా అమలు చేయడం ముఖ్య విధి అని, దీనికి గాను జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ప్రణాళిక ప్రకారం పని చేయాలని, సమన్వయంతో టీమ్ వర్క్ చేయాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లో అక్రమ రవాణా జరగవద్దని ఆదేశించారు.ఓటర్లు ప్రలోభాలకు గురి చేసే విధంగా ఎలాంటి నగదు, బహుమతులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్త్రాలు, ఆభరణాలు ఇలా ఏదైనా అడ్డుకోవాలని అన్నారు.పటిష్టంగా వాహనాల తనిఖీ చేయాలని, అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా చెక్ పోస్ట్ నిర్వహణతో పాటుగా జిల్లా వ్యాప్తంగా తనిఖీలు, రైడ్ లు నిర్వహించాలని అన్నారు.సిబ్బంది ఎన్నికల డ్యూటీపై పూర్తి అవగాహన, రోల్ క్లారిటీ కలిగి ఉండాలని, ఒత్తిడి లేకుండా పని చేయాలని అన్నారు.ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యమైన ప్రతి అధికారితో సమన్వయంగా పని చేయాలన్నారు.పారామిలిటరీ సిబ్బందిని ప్రణాళిక బద్ధంగా నిబంధనల మేరకు ఎన్నికల విధుల్లో ఉపయోగించుకోవాలని సూచించారు.వివాదాలకు తావు లేకుండా పారదర్శకంగా పని చేయాలని సూచించారు.రౌడీ, సస్పెక్ట్ షిటర్స్ ను, ట్రబుల్ మాంగర్స్ ను, గత ఎన్నికల్లో నేర చరిత్ర ఉన్న వారిని బైండోవర్ చేయాలని, లైసెన్స్ కలిగిన ఆయుధాలను స్వాధీన పరుచుకోవాలని అన్నారు.ఎన్నికల నియమావళి అములులో ఉందని, పౌరులు బాధ్యతగా ఉండాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన,ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి కేసులు తప్పవని హెచ్చరించారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు, ఓటర్లు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా వ్యాప్తంగా పటిష్టంగా పని చేస్తున్నామని అన్నారు.ఇతర శాఖలతో కలిసి కోదాడ రూరల్ పీఎస్ పరిధి రామాపురం క్రాస్ రోడ్డు వద్ద, మఠంపల్లి పీఎస్ పరిధి మట్టపల్లి బ్రిజ్జి వద్ద, చింతలపాలెం పరిధిలో 4 చెక్ పోస్ట్ లు దొండపాడు వద్ద, పులిచింతల ప్రాజెక్ట్ వద్ద, చింత్రియాల వద్ద, బుగ్గమాదారం వద్ద అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వీటికి అనుబంధంగా అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టులు సూర్యాపేట రూరల్ పీఎస్ టేకుమట్ల వద్ద, బీమారం వద్ద, తిరుమలగిరి పీఎస్ పరిధి పాత తిరుమలగిరి వద్ద, వెలిశాల వద్ద, మోతె పరిధి మామిళ్లగూడెం వద్ద, అనంతగిరి పరిధి శాంతినగర్ వద్ద, నేరేడుచర్ల పరిధి చిల్లేపల్లి వద్ద, మద్దిరాల పరిధి కుంటపల్లి వద్ద అంతర్ జిల్లా చెక్ పోస్టులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎలక్షన్ కోడ్ అములులోకి వచ్చిన రోజు నుండి ఇప్పటి వరకు సీజ్ చేసిన వాటి వివరాలను వెల్లడించారు. 1 కోటి 18 లక్షలు నగదు, 5 లక్షల 25 వేల విలువ గల 890 లీటర్ల మద్యం, 1 కోటి 10 లక్షల విలువగల బంగారు, వెండి ఆభరణాలు, 70 లక్షల 30 వేల విలువగల ఎలక్ట్రానిక్ పరికరాలు, దుస్తులు, ఎక్సైజ్ పోలీసు అధ్వర్యంలో 33 లక్షల విలువ గల మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు.మొత్తం జిల్లా వ్యాప్తంగా అన్ని కలిపి 3 కోట్ల 43 లక్షల విలువ సీజ్ చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో ఏఎస్పీ నాగేశ్వర రావు, అర్మడ్ ఏఎస్పి జనార్ధన్ రెడ్డి, ట్రైనీ ఐపిఎస్ రాజేష్ మీనా, డీఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, మట్టయ్య, శ్రీనివాస రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీరారాఘవులు, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ పాండరి, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, కమ్యునికేషన్, డీసీఆర్బీ సిబ్బంది పాల్గొన్నారు.



## బార్ అసోసియేషన్ అభివృద్ధి కొరకు కృషి చేయాలి

**-బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి**

హుజూర్ నగర్, ఏప్రిల్ 2 (జనంసాక్షి): తమ మీద ఉన్న నమ్మకంతో తమను ఏకగ్రీవంగా ఎన్నుకొని పదవీ బాధ్యతలు అప్పగించిన న్యాయవాదుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తనతో పాటుగా మిగతా కార్యవర్గం అంతా న్యాయవాదుల శ్రేయస్సు కొరకు, బార్ అసోసియేషన్ అభివృద్ధి కొరకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అలాగే న్యాయవాదులు తమ కార్యవర్గానికి పూర్తి సహకారాన్ని అందించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి న్యాయవాదులను కోరారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడుగా, కోశాధికారిగా ఎన్నికైన జక్కుల నాగేశ్వరరావు, బానోతు సురేష్ కుమార్ ల చేత ఆయన మంగళవారం బార్ అసోసియేషన్ హాల్ నందు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ లో న్యాయస్థానాల పెంపు, న్యాయస్థానాలలో తగిన మౌలిక వసతుల కల్పన, సిబ్బందిని సమకూర్చటం, న్యాయవాదుల సంక్షేమానికి తమ కార్యవర్గం చిత్తశుద్ధితో పనిచేస్తుందని న్యాయవాదులకు హామీ ఇచ్చారు. న్యాయవాదులకు ఎప్పుడు ఎవరికి ఏ అవసరం వచ్చిన తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి న్యాయవాదుల పక్షాన నిలబడి కొట్లాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నట్టే సత్యనారాయణ, అంబటి శ్రీనివాసరెడ్డి, చనగాని యాదగిరి, నాగేష్ రాథోడ్, రవికుమార్, రామ లక్ష్మారెడ్డి, నారాయణరెడ్డి, వట్టికూటి అంజయ్య, ఎం.ఎస్ రాఘవరావు, సైదా హుస్సేన్, పసుపులేటి వీరు, మద్దుల నాగేశ్వరరావు, జుట్టుకొండ సత్యనారాయణ, లతీఫ్, క్రాంతి, ప్రదీప్తి, రేణుకాదేవి, రమాదేవి, రమణారెడ్డి, చక్రాల వెంకటేశ్వర్లు, గొట్టె ప్రశాంత్ బట్టిపల్లి ప్రవీణ్ కుమార్, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

పెన్ పహాడ్ ఏప్రిల్ 02 (జనం సాక్షి) : అక్రమంగా మట్టిని తరలిస్తున్న మూడు ట్రిప్పర్లను పట్టుకున్నట్లు ఎస్సై పెరిక రవీందర్ తెలిపారు మంగళవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామంనుండి అనుమతి లేకుండా మూడు టిప్పర్లు సూర్యాపేటకు అక్రమంగా మట్టిని తరలిస్తుండగా క్రాస్ రోడ్డు వద్ద పట్టుకొని రెండు టిప్పర్లను తాసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి కి అప్పగించినట్లు తెలియజేశారు, కాగా మరో టిప్పర్ కు చెందిన డ్రైవర్ టిప్పర్ను వదిలేసి పారిపోవడంతో ఆ టిప్పర్ ను అక్కడే వదిలేశారు, వదిలివేసిన టిప్పర్ నెంబర్ 29 టి 64 73 గా పోలీసులు గుర్తించడం జరిగింది దీనిపై ఏం చర్యలు తీసుకుంటారో వేసి చూడాల్సిందే...



## రైతులకురుణమాఫీ రైతుబంధు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం



పెన్ పహాడ్, ఏప్రిల్ 02 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఒకేదపా రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు అందించడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కువ శాతం వ్యవసాయ రంగం మీద ఆధారపడి ఉన్న రైతులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక రైతులకుఉచిత కరెంటు , చివరి భూములకు సాగునీరు, రైతులకు ధాన్యానికి కింటాకు 500 బోనస్ఇస్తామని హామీలు ఇచ్చి హామీలను విస్మరిస్తుందని ఆయన ఆరోపించారు. రైతు ఆత్మహత్యలకు కాంగ్రెస్ పార్టీ కారణమన్నారు.ఐ కే పి సెంటర్లో వసతులు కల్పించకపోవడం ధాన్యాన్ని గిట్టుబాటు ధర కల్పించకపోవడం మిల్లర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులకు రైతుల పోట్టగొడుతున్నారని ఆరోపించారు. సాగునీరు పంటలకు ఒక్క కారు నీరు కూడా అందించిన పాపన పోలేదని, నీరు లేక చెరువులు, కుంటలు, ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటి పశువుల కూడా త్రాగడానికి నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల అభివృద్ధికి పెద్దపీట వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు ఊరుకొండ రాధాకృష్ణ, పొదిల నాగార్జున, కొండ జానకి రాములు, ఎగ్గడి మురళి, రంగినేని రాజేష్, షేక్ రహిమాన్ , గంగారపు సైదులు, తదితరులు పాల్గొన్నారు...

## త్రాగునీటిపై ముందస్తు చర్యలు చేపట్టాలి



పెన్ పహాడ్ ఏప్రిల్ 02.(జనం సాక్షి)

మండలంలోని గ్రామాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీ రాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితి, ఎండ తీవ్రత వలన గ్రామాలలోని బావులలో మీరు ఇంకి పోవడంతో గ్రామాలలో తాగునీటికి ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉంటుందని గ్రామ కార్యదర్శులు బాధ్యతాయుతంగా ముందస్తు చర్యలు తీసుకోవాలనీ, గ్రామాలలో పాడైపోయిన హ్యాండ్ పంపులను బాగు చేయించి త్రాగునీటి కొరత రాకుండా చూడాలని ఆదేశించిచారు. . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరావు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్ ,ఎస్ఐ రవీందర్, ఎంపీఓ నరేష్ ,డిటి లాలు నాయక్, పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు సక్రమంగా నిర్వహించాలి

**డిఆర్డిఓ పిడి మధుసూదన్ రాజులి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న పిడి మధుసూదన్ రాజు**



పెన్ పహాడ్ ఏప్రిల్ 02 (జనం సాక్షి) : ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధ్యానం కొనుగోలు కేంద్రాల్లో నిర్వహకులు కాంటాలను సక్రమంగా నిర్వహించాలని డిఆర్ఓ పి డి జి మధుసూదన్ రాజు అన్నారు మంగళవారం మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామం లో ఏర్పాటుచేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని గన్ని బ్యాగుల కొరత ఉంటే వెంటనే తెలియజేయాలని రికార్డులు సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు అనంతరం సింగారెడ్డి పాలెం గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్ద ఉపాధి హామీ పనులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఏపిఎం అజయ్ నాయక్, ఏపీఓ రవి, సీసీ చెన్నయ్య, విఓఏ విజయ,నీరజ, ఇందిరమ్మ, సుమలత,ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి, పాల్గొన్నారు...

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు..

**ఎన్నికల ప్రచారంలో బాగంగా ముందస్తు అనుమతి లేనిదే ర్యాలీలు,సభలు మరియు సమావేశాలు నిర్వహించరాదు.**

**జిల్లా ఎస్పి చందనా దీప్తి**



నల్గొండటౌన్, ఏప్రిల్ 02(జనంసాక్షి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీ నాయకులు మరియు ఇతర సంఘాల నాయకులు ముందస్తు అనుమతి లేనిదే ఎలాంటి ర్యాలీలు,సభలు సమావేశాలు నిర్వహించరాదని ఎవరైన ఎంసీసీ ని ఉల్లంఘిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాజకీయ పార్టీలు, సభలు,సమావేశాలు,ఊరేగింపులు నిర్వహించేటప్పుడు ముందస్తు దరఖాస్తు పెట్టుకొని దరఖాస్తులో తేది ప్రారంభ, సమయం, స్థలం, రూట్ మరియు ముగింపు సమయం రాయవలను నోడల్ అధికారి అనుమతి పొందిన తరువాత అనుమతులో ఉన్న నిబందల ప్రకారం ర్యాలీలు నిర్వహించలను.ప్రచారాలకు ఉపయోగించే వాహనాలకు, మైక్ లకు గానీ ముందస్తుగా నోడల్ అధికారి అనుమతి పొందవలెను.ఎన్నికల ప్రచారం ర్యాలిలో బాగంగా మూడు వాహనాలకు మాత్రమే వరసగా వెళ్ళుటకు అనుమతి ఉండును. అంతకు మించి ఎక్కువ వాహనాలు ఉన్నప్పుడు ప్రతి మూడు వాహనాలకు కనీసం 100 మీటర్ల దూరంలో ఖాళీ ఉండే విధంగా వెళ్లవలను.సభలు సమావేశాలు నిర్వహించి నప్పుడు నిర్ణీతకాలవ్యవధిలో నోడల్ అధికారి ఇచ్చిన అనుమతి ప్రకారం కచ్చితంగా పూర్తి చేయవలెను. ఎట్టి పరిస్థితుల్లో రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు ప్రచారాలకు అనుమతి లేదు.ప్రభుత్వ స్థలాలు, విద్యాలయాలు, ప్రార్థన మందిరాలలో సభలు,సమావేశాలు మరియు ప్రచారాలు నిర్వహించరాదు.ప్రచార వాహనాలకు అనుమతి పొందిన పత్రంను వాహన ముందు భాగంలో కనిపించే విధంగా అద్దానికి అతికించి వలను,అదేవిధంగా అనుమతిలో ఉన్న విధంగా మాత్రమే మైకులు అమర్చవలను. ఎవరైనా పై నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయబడుతాయి అని అన్నారు.

# మత్తు పదార్ధాలకి దూరంగా ఉందాం సమాజాన్ని కాపాడుదాం

**యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలి: జిల్లా ఎస్పి చందనా దీప్తి**



నల్గొండటౌన్, ఏప్రిల్ 02(జనంసాక్షి) జిల్లాలో అక్రమ గాంజయి,డ్రగ్స్ రవాణా మరియు వినియోగం మీద ఉక్కు పాదం మోపుతు నిఘా పెడుతూ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పి తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు విడుదల చేసిన గంజాయి మరియు కల్తీ కల్లుని నిర్మూలిద్దాం సమాజాన్ని కపాడుదాం అనే పోస్టర్ అవిష్కరించడం జరిగింది.ఈ సందర్బంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిది అని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం మన అందరూ పైన ఉన్నది అని అన్నారు. యువత తెలిసి తెలియక మత్తు పదార్థాల బారిన పడడం వల్ల యువత యొక్క బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని అన్నారు. నిషేధిత డ్రగ్స్ వాడడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు,ఇతర నేరాలకు పాల్పడుతూ కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు.జిల్లాలో యువతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల కళాశాలల్లో పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల జీవితం నాశనం చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జిల్లా పరిధిలో అక్రమ గంజాయి,డ్రగ్స్ రవాణా మరియు వినియోగం అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటున్నమని మత్తు పదార్థాల రవాణా మీద ఎన్నొ దాడులు నిర్వహిస్తూ, ఎంతో మందిని అరెస్టు చేసి జైలు పాలు చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎవరైన గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నంబర్ 8712671111 కి సమాచారం తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, యస్.బి డిఎస్పీ రమేష్,నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, డి.సి.అర్.బి డిఎస్పీ సైదా, సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మి నారాయణ, సిఐలు వెంకటయ్య,సైదులు, మహా లక్ష్మయ్య, ఏ.యస్.ఐ శ్రీనివాస్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సారా నిర్మూలన కై ప్రత్యేక డ్రైవ్

**-23 లీటర్ల సారాతో పాటు 300 కిలోల బెల్లం స్వాధీనం**

హుజూర్ నగర్, ఏప్రిల్ 2 (జనంసాక్షి): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో సారా నిర్మూలన కై ఎక్సయిజ్ శాఖ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి ఆదేశాల మేరకే సూర్యాపేట జిల్లా ఎక్సయిజ్ అధికారి లక్ష్మనాయక్ ఆధ్వర్యంలో మంగళవారం హుజుర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని మట్టంపల్లి, చింతలపాలెం, మెల్లచెర్వు మండలాలలోని పలు గ్రామాల్లో నల్గొండ ఎక్సయిజ్ ఎన్ఫోర్స్మెంట్, సూర్యాపేట డి.టి.ఎఫ్, కోదాడ స్టేషన్ తో పాటు హుజుర్ నగర్ ఎక్సయిజ్ సిబ్బంది సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 23 లీటర్ల సారాతో పాటు 300 కిలోల బెల్లం ను స్వాధీనం చేసుకోని, ఒక వాహనంను సీజ్ చేయడమైనది.ఈ కేస్ లలో ఎర్రకుంట తండాకు చెందిన బానోతు శ్రీను ల నుండి 5 లీటర్లు, బాణోత్ హనుమ నుండి 3 లీటర్లు సారా స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేయడమైనది. చింతలపాలెం మండల కేంద్రంలో ఒక ఇంట్లో దాచిన 300 కిలోల బెల్లం ను సీజ్ చేయడమైనది. ఆ ఇంటి వ్యక్తి పరారీ లో వున్నాడనీ అదే గ్రామానికి చెందిన చిత్తలూరి లక్మి సారా విక్రయిస్తుండగా ఆమె వద్ద నుండి 5 లీటర్ల సారా స్వాధీనం చేసుకోవడమైనది. ఆమె పై కేస్ నమోదు చేయడమైనది. మట్టంపల్లి మండలంలో అవిరేణి కుంట తండా, సుల్తానాపూర్ తండా, రామచంద్ర పురం తండా శివార్లలో దాచి ఉంచిన సుమారు 900 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేయడమైనది. ఈ దాడులలో జిల్లా ఎక్సయిజ్ అధికారి శ్రీ లక్ష్మ నాయక్ తో పాటు, సీఐలు రాకేష్, మల్లయ్య, శంకర్ ల తో పాటు ఎస్సైలు, సిబ్బంది



పాల్గొన్నారు.

**ఒక ద్వి చక్ర వాహనం పట్టివేత**

మట్టంపల్లి మండలం కాల్వపల్లి తండాకు చెందిన బానోతు కోట, బాణోత్ సోముడు చౌటుపల్లి గ్రామానికి 10 లీటర్ల సారా తరలిస్తున్న క్రమంలో కోటా హెూండా షైన్ వాహనంను సీజ్ చేయడమైనది. బానోతు సోముడు పరారీ కాగా ఇరువురు పై కేస్ నమోదు చేయడమైనది. ఈ కేస్ లో జగన్ మోహన్ రెడ్డి తో పాటు రవి , నరేష్, నాగరాజ్, రుక్మ రెడ్డి, దనుంజయ్ పాల్గొన్నారు.



# ఘనంగా పున్నాగ పూలు పుస్తకావిష్కరణ



రఘునాధపాలెం, ఏప్రిల్ 02(జనంసాక్షి) ఃబాలసాహిత్య వేదిక కన్వీనర్ కోండ్రు బ్రహ్మం సంపాదకత్వంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్ఎస్సి కాలనీ బాలబాలికలచే రాయబడిన కథల సంకలనం పున్నాగ పూలు పుస్తకాన్ని డిఇఓ సోమశేఖర శర్మ ఆవిష్కరంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లల్లో దాగిన సృజనను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఖమ్మం జిల్లాలో ఇటీవల ఈ కృషి విస్తృతంగా జరుగుతోందన్నారు. పుస్తక సంపాదకులు కోండ్రు బ్రహ్మంని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్రావ్ని, దాతలు పూనాటి వెంకటేశ్వర్లు, నారాయణరావునుఅభినందిస్తున్నానన్నారు. ప్రపంచ పిల్లల పుస్తక దినోత్సవం ఆవిష్కరణ జరగడం గొప్ప విషయమన్నారు. కథలంటే పిల్లలకు చాలా ఇష్టమని, ఇందులో వారి ఊహాశక్తి అద్భుతంగా ఉందని అన్నారు. 39 మంది బాలబాలికలు కథలు రాయడం సంతోషంగా ఉందన్నారు. గతంలో తొలుత కవిత్వ సంకలనం తొలిజల్లు, ఇప్పుడు కథల సంకలనం పున్నాగ పూలు రావడం చాలా హర్షనీయమన్నారు. మరిన్ని సంకలనాలు ఈ పాఠశాల నుండి రావాలని ఆశిస్తూ పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పుస్తకాన్ని ప్రముఖ బాలసాహితీ వేత్త కన్నెగంటి వెంకటయ్య సమీక్ష చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో బాల సాహితీవేత్తలు కొమ్మవరపు కృష్ణయ్య,గద్దపాటి శ్రీనివాసు, షఫీ, సుజాత, కొల్లు వెంకటేశ్వరరావు, జాషువా సాహిత్య వేదిక ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, టీజీవో నాయకులు నయీమ్ పాషా, పాఠశాల ఉపాధ్యాయులు సంధ్యా, తిరుపతమ్మ, శ్రీదేవి, వై వి ,శశికళ ,కమల ఉస్మాన్ అలీ, శ్రీరామ్మూర్తి, జయపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతకు అండగా బిఆర్ఎస్ ఉద్యమ బాట

**రైతులకు 25 వేల నష్టపరిహారం, రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్**

నల్గొండటౌన్, ఏప్రిల్ 02(జనంసాక్షి)

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల కరువు పరిస్థితులు ఏర్పడి, లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని నల్లగొండ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ గారు, ఏమ్మెల్సీ కోటి రెడ్డి, నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లబోతు భాస్కర రావు, చిరుమర్తి లింగయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు.

రెండు రోజుల క్రితం మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ పిలుపుమేరకు రైతులను ఆదుకోవాలని, ధాన్యానికి రూ.500 బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ హామీలు అమలు చేయాలని కోరుతూ జిల్లా అధ్యక్షులు మరియు మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వెళ్లగా వినతి పత్రం స్వీకరించడానికి జిల్లా ఉన్నతాధికారులు అందుబాటులో ఉండి తమను కలకపోవడంతో డిఆర్ఓ కు వినతిపత్రం అందజేశారు.ఇది ప్రజాస్వామ్య దేశమని రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తేవడానికి తాము కలెక్టరేట్ కు వస్తే తమను కలవకపోవడం మంచి పద్ధతి కాదని గతంలో కూడా ఇదే విధంగా ప్రవర్తించారని మండిపడ్డారు ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ ప్రజా సేవకులైన అధికారులు ప్రజల తరఫున ఎవరు వచ్చినా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంటుందని వారు అన్నారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ దున్నపోతుపై వర్షంలా రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే నీరు, విద్యుత్ నిర్వహణలో రైతులు ఆగమైతున్నారని అన్నారు.

ఇతర పార్టీల ఎమ్మెల్యేలను పార్టీ నాయకులను గుంజుకునే శ్రద్ధ రైతులపై లేదన్నారు.

నీళ్లున్నా రైతులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడతామని చెప్పారు.రాష్ట్ర గిరిజన అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షులు రామచంద్రు నాయక్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి,కనగల్ ఎంపీపీ కరీం పాషా సింగిల్ విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, ఆలకుంట్ల నాగరత్నం రాజు, దోటి శ్రీనివాస్ లు నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్, నారబోయిన బిక్షం, బకరం వెంకన్న, తిప్పర్తి వైస్ ఎంపీపీ ఏనుగు వెంకట్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, నల్గొండ తిప్పర్తి కనగల్ పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి పల్ రెడ్డి రవీందర్ రెడ్డి అయితగోని యాదవ్ పట్టణ పార్టీ కార్యదర్శి సంధినేని జనార్ధన్ రావు మాజీ కౌన్సిలర్లు రావుల శ్రీనివాస్ రెడ్డి,మెరుగు గోపి నల్గొండ మండల పార్టీ కార్యదర్శి బడుపుల శంకర్జి జంగయ్య నాగరాజు విద్యార్థి నాయకుడు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నుండి రక్షించుకుందాం ఓ ఆర్ ఎస్ వాడుకుందాం

## మాటూరు పేట వైద్యాధికారి

మధిర ఆర్సి, ఏప్రిల్2. (జనంసాక్షి)

మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వీరబాబు ఆధ్వర్యంలో మంగళవారం (ఆషాడే) ఆశ కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో వైద్యాధికారి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది ప్రతిరోజు గృహ సందర్శన చేయాలని, టార్గెట్ కపుల్స్ ను గుర్తించి, 12 వారాల లోపు గర్భిణీ స్త్రీని నమోదు చేయాలని, నిలువ నీరు లేకుండా పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని, తద్వారా దోమల నిర్మూలన చర్యలు చేపట్టాలనిఆరోగ్య అవగాహన కల్పించారు. ఓ.ఆర్.ఎస్ ప్రాణ రక్షక ద్రవమని, ఉష్ణోగ్రతలు పెరగడం వలన, వడదెబ్బ తగిలి అవకాశం ఉంది. ఎండలో బయటకు వెళ్లి వచ్చిన వ్యక్తి, లేదా ఇంట్లో ఉన్న వ్యక్తికి కూడా వడదెబ్బ తగిలే అవకాశం ఉంది. అకస్మాత్తుగా జ్వరం రావడం. విపరీతమైన తలనొప్పి, అధిక చమట, దాహం, చమట పట్టకపోవడం, కండరాల నొప్పులు, బలహీనత ఇవన్నీ వడదెబ్బ లక్షణాలు. అప్పుడు పరిస్థితి మరి ఇబ్బందిగా ఉంటే దగ్గరలోని ప్రభుత్వ హాస్పటల్ కి వెళ్ళవలెను. ఈ ఎండాకాలంలో మంచినీళ్లు, మజ్జిగ, నిమ్మకాయ నీళ్లు, పుచ్చకాయ తాజా పండ్లను, మరియు ఓ.ఆర్.ఎస్ ను ఎక్కువగా తీసుకోవాలని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని ఓ ఆర్ ఎస్ ను ప్యాకెట్లను ఆశా కార్యకర్తలు ద్వారా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి గ్రామపంచాయతీలో అందుబాటులో ఉంటాయని, గ్రామాల్లో వచ్చే జ్వరం కేసులను అశ్రద్ధ చేయొద్దని ఒకటి రెండు రోజుల్లో జ్వరం తగ్గకపోతే మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని వైద్యాధికారి తెలియపరిచారు. ఈ సమావేశంలో హెల్త్ సూపర్వైజర్స్ శరత్ బాబు, భాస్కర్ రావు, సుభాషిని, ఎం ఎల్ హెచ్ పి ప్రదీప్ డీఈవో కిరణ్ బాబు ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.





# యేసుక్రీస్తు మార్గాలను అనుసరించాలి

## పాస్టర్లు పరంజ్యోతి, అజయ్ బాబు

తల్లాడ, ఏప్రిల్ 02(జనంసాక్షి)

మానవాళి మనుగడ కోసమే యేసుక్రీస్తు ఈ లోకానికి సజీవుడై వచ్చాడని, ప్రతిఒక్కరూ ఆయన చూపిన ప్రేమ, శాంతి, దయా, కరుణ మార్గంలో నడవాలని పాస్టర్లు ఎం పరంజ్యోతి, ఎం అజయ్ బాబు సూచించారు. సోమవారం రాత్రి జూలూరుపాడు మండలం వినోభా నగర్ గ్రామంలో సృష్టికర్త యేసుక్రీస్తు రాజ్యసవార్త పండుగలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మూడురోజుల పాటు జరిగే పండగల్లో తొలిరోజు జరిగిన ఆరాధనలో వారు మాట్లాడుతూ సమాజ హితం కోసం మనం కూడా మారుమనసు కలిగి ఉండాలని సూచించారు. పాపాల నుండి విముక్తి పొందాలంటే మారుమనస్సు కలిగి ఉండాలన్నారు. యేసుక్రీస్తు సూచించిన ఆజ్ఞల ప్రకారం ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. తొలిరోజు పండుగకు క్రైస్తవ సోదరులు భారీగా హాజరయ్యారు. అంతే కాకుండా మంగళవారం, బుధవారం కూడా పండుగలు నిర్వహించడం జరుగుతుందని, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# యువత స్వశక్తితో ఎదగాలి ఎమ్మెల్యే బాలు నాయక్

కొండమల్లేపల్లి ఏప్రిల్ 2 జనం సాక్షి :

యువత స్వశక్తితో ఎదిగి అన్ని రంగాలలో రాణించి వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు మంగళవారం నాడు ఎమ్మెల్యే బాలు నాయక్ మండల పరిధిలోని బుద్దానితండాకు చెందిన మూడావత్ శంకర్ సుజాత నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ హోంనీడ్స్ దేవరకొండ రోడ్డులో కేతావత్ పవన్ నూతనంగా ఏర్పాటు చేసిన వేదశ్రీ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ యువత నూతనంగా వ్యాపారాలు ఏర్పాటు చేసి ఆర్థికంగా జీవితంలో స్థిరపడడంతో పాటు పది మందికి ఉపాధి కల్పించడం అభినందనీయం అని అన్నారు అనంతరం షాపు యజమానులను అభినందించారు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో వివిధ వ్యాపారాలు ఏర్పాటు చేయడం శుభసూచకం అని అన్నారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, ఎంపిపి బిక్కునాయక్, ముక్కమల్ల వెంకటయ్యగౌడ్, ఎంపిటిసి జగన్ నాయక్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, కొట్ల జగదీష్, తోటపల్లి వెంకటయ్య, కొట్ల వెంకటయ్య, పెద్దిశెట్టి సుధాకర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, ఎస్సై షాకీర్

కల్లూరు ఏప్రిల్ 02(జనం సాక్షి)



కల్లూరు బస్టాండ్ నందు ఆర్టీసీ సత్తుపల్లి డిపో ఆధ్వర్యంలో 60 రోజులపాటు ప్రయాణికులకు అందించే ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సత్తుపల్లి డిపో మేనేజర్ యువ రాజ్యలక్ష్మి స్థానిక ఎస్సై షాకీర్ తో కలిసి మంగళవారంప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సత్తుపల్లి డిపో పరిధిలో కల్లూరు బస్టాండ్ నందు గత రెండు సంవత్సరాలుగా ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బందికి దాతల సహకారంతో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు .దీనిలో భాగంగా ఈ సంవత్సరం ప్రయాణికులకు దాతల సహకారంతో 60 రోజులపాటు ఉచిత మజ్జిగ పంపిణీ చేయాలని సంకల్పించినట్లు ఆమె తెలిపారు . మొదటి సంవత్సరం 30 రోజులపాటు పంపిణీ చేశామని, రెండవ సంవత్సరం 50 రోజులపాటు ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినట్లు మూడో సంవత్సరం 60 రోజులు ప్రయాణికులందరికీ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయాలని సంకల్పంతో ముందుకు వెళుతున్నట్లు వివరించారు. మొదటి రోజు ఆర్టీసీ సత్తుపల్లి డిపో కార్గో ఎగ్జిక్యూటివ్ ఎస్కే మునీర్ పాష 200 మంది ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినట్లు ఆమె వివరించారు. సత్తుపల్లి డిపో పరిధిలో ఏ కార్యక్రమం మొదలుపెట్టిన ముందుగా కల్లూరు ప్రాంతవాసులు ముందుకు వచ్చి తమదాతృత్వాన్ని చాటుకోవడం అభినందనీయమని అన్నారు. గత రెండేళ్లుగా వేసవిలో ప్రయాణికులకు కూలింగ్ వాటర్ తో పాటు ఉచిత మజ్జిగ పంపిణీ చేస్తున్న దాతలను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. స్థానిక ఎస్సై షాకీర్ మాట్లాడుతూ దాతలు ప్రయాణికులు అందరికీ ఉచిత మజ్జిగ పంపిణీ చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేదని కొత్త సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ సంవత్సరం కూడా మజ్జిగ పంపిణీ చేయడం సంతోషించదగిన విషయమని అన్నారు. దాతలు వారి పుట్టినరోజులు, పెండ్లి రోజులు సందర్భంగా ప్రయాణికుల మధ్య జరుపుకోవడం సంతోషకరమని అన్నారు . అనంతరం ఎస్ఐ షాకీర్ ను డిపో మేనేజర్ దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కార్గో ఎగ్జిక్యూటివ్ ఎస్కే మునీర్ పాషా, సేఫ్టీ డ్రైవర్ రెడ్డి, ట్రాఫిక్ గైడ్ వెంకటేష్ ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# పువ్వాడ నగర్, కెసిఆర్ నగర్ పేదలకు న్యాయం చెయ్యాలి.. సిపిఐ డిమాండ్..



ఖమ్మం ఆర్సి,ఏప్రిల్02(జనంసాక్షి)

కెసిఆర్ నగర్ ఫ్రీడమ్ ఫైటర్ల సమస్యగాని, రఘునాథపాలెం మండలంపువ్వాడ నగర్ పేదల ఇల్లులు కూల్చివేత పై తక్షణమే రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వ రావు, జిల్లా కలెక్టర్ మౌనం వీడి పేదలకు న్యాయం చెయ్యాలని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం డిమాండ్ చేశారు. ఈ రోజు సిపిఐ ముఖ్యుల సమావేశంలో సలాం మాట్లాడుతూ, పేదలపై అరాచకాన్ని మానుకోవాలని ఓ పథకం ప్రకారంగా ఖమ్మం నియోజకవర్గంలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నయని గత అధికారులు ఇప్పుడున్న ఉన్న అధికారుల పై విచారణ జర్పించాలని నిజ నిర్ధారణ కమిటీ వెయ్యాలని చూస్తుంటే పాతసారా కొత్త సీసాతో వచ్చినట్టుందని తీవ్రంగా విమర్శించారు తక్షణమే పేదలకు ఇచ్చిన ప్లాట్లను వాళ్ళకే ఒప్పజెప్పి నష్ట పరిహారము ఇప్పించాలని దొంగ బడాబాబుల సంగతి చూడాలని సలాం డిమాండ్ చేశారు లెనిన్ నగర్ లో జరిగిన సమావేశానికి %ంని% చానా అధ్యక్షత వహించారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సంబశివారెడ్డి, జ్వాలా నర్సింహారావు, ఎండీ రెహమాన్, డి.శేఖర్ నాయక్, పిచ్చాయ్య, రెహమాన్, ఖాసీం పాషా, దుర్గ నాథ్, భద్రం తదితరులు పాల్గున్నారు.

## సత్తా చాటిన బాలాజీ స్కూల్ విద్యార్థులు

కల్లూరు ఏప్రిల్ 02(జనం సాక్షి)

2024- 25 విద్యా సంవత్సరంలో నవోదయ పాఠశాలల్లో ఆరో తరగతిలో ప్రవేశానికి సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన పరీక్షా ఫలితాలలో కల్లూరు పట్టణంలోని బాలాజీ హై స్కూల్ కు చెందిన 11 మంది విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. పాలేరు నవోదయ పాఠశాలలో ప్రతి సంవత్సరం లాగే, ఈ విద్యా సంవత్సరం కూడా తమ బాలాజీ హై స్కూల్ నుండి 11 మంది విద్యార్థిని విద్యార్థులు, అర్హత సాధించినట్లు, కరస్పాండెంట్ వలసాల బాలాజీ తెలిపారు. ఆరో తరగతిలో



ప్రవేశానికి అర్హత సాధించిన విద్యార్థుల వివరాలుమామిడాల శ్రీమాన్ దీపక్, మేకల. అన్విత..గరిడేపల్లి. నవ్య శ్రీ తుమ్మలపల్లి. క్షేత్రజ్ఞ, కుదురుపాక. శ్రీ సాయి తేజష్. రాచప్రోలు శ్రీ నరేష్.భూక్య. సంజయ్ రాజ్.. ఎం మణి చరణ్, వి నూతన్.. వి అర్చన. బి వర్షిత్. తదితరులు సీట్లు సాధించినట్లు బాలాజీ తెలిపారు. సీట్లు సాధించిన వారిని మండల విద్యాశాఖ అధికారి దామోదర ప్రసాద్, కరస్పాండెంట్ వలసాల బాలాజీ, హెచ్ఎం కొదమసింహం, నరేంద్ర కుమార్, పుచ్చకాయల సత్తి రెడ్డి, ఖమ్మంపాటి స్వరూప,శిరీష, సిహెచ్ కిరణ్ కుమార్, అధ్యాపక బృందం అభినందించారు.